కథ

# వెలుతురు వైపు...

తెల్లవా ఝామున లేవాలంటే నాకు మహా బద్ధకం. ఓ పట్టాన లకువ రాదు. ఆ టైంలోనే నన్ను డిస్టర్బ్ చేయాలని పం పట్టింది కాబోలు మా శ్రీమతి. చెవిలో లౌడ్ స్పీకర్ పెట్టినట్లు ఒ టే నస. పార్థసారథి వచ్చాడంటే వేళాకోళం చేస్తుందనుకున్నాను. హాల్లో వాడి మాట వినబడగానే దిగ్గున లేచాను.

సోఫాలో కూర్చుని దీర్ఘంగా ఆలో స్తున్న పార్థసారథి వాలకం చూసి కొంచెం ఖంగు న్నాను. ఏ చీకూ చింతా లేకుండా ఆనందంగా ండే వాడి మొహంలో ఏవేవో బాధల తాలూకు వాలు కనిపించాయి. డ్రెస్ బాగా నలిగిపోయిం ఫుల్ షర్ట్ టక్ చేసుకుని ఎప్పుడూ టీవిగా డేవాడు. కించిత్తు బాధపడ్డాను.

''ఏంట్రా ఇలా సడెన్‌గా ఊడిప వ్? ఈ గెటప్ ఏంటీ?'' వాడి భుజాన్ని కుదు తూ అడిగాను.

నా స్పర్శతో వాడేదో టెన్షన్ నుండి యటపడ్డట్టు దీర్ఘంగా నిట్టూర్చి ''అమ్మయ్య' అన్నాడు.

ప్రతి చిన్న విషయానికీ తెగ గాబరా పోవడం వాడికి అలవాటే. అంతలో మా శ్రీ ఇద్దరికీ టీ తెచ్చి టీపాయ్ మీద పెట్టింది.

టీ సిప్ చేస్తూ అడిగాను. ''మళ్లీ విస్సుతో ఏదైనా ప్రాబ్లమా?''

నేను ముందే ఊహించాను. రూఢీ యింది.

అది చెప్పడానికే పనిగట్టుకుని వ నంటూ పార్థసారథి అంతా కూలంకషంగా చెప్ప. అదేమంత ఆశ్చర్యం అనిపించలేదు.

పార్థసారథి బాధంతా వాడి కొడు విస్సు గురించే. ఇద్దరికీ ఒక్క క్షణం పడి చావదు. తండ్రిది వితండవాదం. కొడుకేమో ఆ శ భావాలకు అంకితం. వాళ్ళ మధ్య నేను గిపోతున్నాను.

విస్సు కాలేజీలో ఎవరో అమ్మాయి లవ్ చేశాడంట. వాళ్ళు కట్నం ఇస్తామంటున్నా ససేమిరా వద్దంటున్నాడట. సింపుల్‌గా రిజిస్టర్ మ్యారేజీ చేసుకుంటాడట. అమ్మాయి తండ్రి గా డబ్బున్నవాడేనట. నేను ఎలాగైనా ఒప్పించి వి ) కట్నం తీసుకునేలా ప్రయత్నించాలట.

అదే పార్థసారథి వచ్చి నన్ను రిక్ స్ట చేసిన మేటర్. కాసేపు నా పరిస్థితి అయో మయం అయింది. వాడు వెళ్లిపోయాక ఆద బాదరా అన్నీ ముగించుకుని స్కూలుకి బయల్దేరాను. నా ఆలోచనలన్నీ ఆ తండ్రీ కొడుకుల చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి. వారిద్దరి ఆంతర్యాలలో భిన్న ధోరణులు ఎలా చోటుచేసుకున్నాయో అర్థం కాలేదు.

పార్థసారథి నాకు చిన్నప్పట్నించీ ప్రాణస్నేహితుడు. రాజోలు కాలేజీలో ఇద్దరమూ డిగ్రీదాకా చదువుకున్నాం. ఆ తరువాత బిఇడి చేశాం. టీచరు పోస్టులొచ్చాయి. పట్టుమని పదినెలలు తిరక్కుండానే పార్థసారథి జిల్లాస్థాయి ఆఫీసర్ కేడర్‌కి ఎదిగిపోయాడు. కాంపిటేటివ్ పరీక్షలు రాసి డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ అయ్యాడు. ఈమధ్యనే హైదరాబాద్ ట్రాన్స్‌ఫర్ వచ్చింది. ప్రస్తుతం కాకినాడలోనే ఉంటున్నాడు. వాడి మేధస్సు చూసి అంతా ఆశ్చర్యపోయేవారు. అతిగా డబ్బు సంపాదించాలన్న వాడి దురాశ ఒక్కటే నాకు నచ్చేదికాదు.

టీచరుగానే ఉండిపోతే జీతం తప్ప ఏమొస్తుంది? పెద్ద ఉద్యోగమైతే బాగా సంపాదించుకోవచ్చు అనేవాడు పార్థసారథి. ఆ విషయంలోనే వాడి పట్ల అసహ్యం వేసేది. ఉద్యోగం చేస్తూ బోలెడు సంపాదించాడు. పాశర్లపూడిలో పదెకరాల కొబ్బరి తోట కొన్నాడు. గోగన్నమఠంలో ఉప్పునీటి చెరువులున్నాయి. వాడికొచ్చిన సమస్యల్లా విస్సు వ్యవహారమే.

పార్థసారథి కన్నా వాడి కొడుకు విస్సు మహామేధావి. అతడితో సమానంగా మాట్లాడడం కష్టంలో కూడుకున్నదే. ఓ విషయంలో జోక్యం చేసుకుని ఘోరంగా దెబ్బతిన్నాను. సమాజ సేవ, సంఘ సంస్కరణ విస్సు ప్రధాన ఆశయాలు. అంతకు మించిన ఆత్మవిశ్వాసం, స్వయం నిర్ణయాధికారం ఉన్నాయి. అతడి మహోన్నత భావాలు అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తుతాయి.

డిగ్రీ పూర్తయిన తరువాత ఎంఎస్సీ ఎలక్ట్రానిక్స్ సబ్జెక్ట్‌లో పీజీ చేయమని విస్సు మీద వత్తిడి తెచ్చేవాడు పార్థసారథి. అతడికి సుతరామూ నచ్చలేదు. ఓ అరడజను మంది నిరుద్యోగ యువకులతో గ్రూప్ తయారుచేసాడు విస్సు. సిఎంఇవై మంచి లోను కోసం అప్లయ్ చేసాడు. కాయర్ ప్రొడక్ట్స్ యూనిట్‌కి లోన్ మంజూరైంది. కోకోనట్ కాయర్ నుంచి డోర్‌మేట్లు, కార్పెట్లు, రోప్స్, జియోటెక్స్‌టైల్స్, కరల్డ్ కాయర్... ఇలా పలు ఉత్పత్తులు రూపొందిస్తూ లాభాలు గడిస్తున్నాడు. అనేకమందికి అందులో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాడు. గ్రూప్‌లోని మిగిలిన సభ్యులకు సమానంగా లాభాల్ని పంచడం పార్థసారథికి ఇష్టముండేది కాదు. కొడుక్కి చాలాసార్లు చెప్పిచూసాడు. అతడి పంథా మారలేదు. చివరికి నన్నూ ప్రయోగించాడు. నచ్చచెప్పాలని విశ్వప్రయత్నమూ చేసాడు. నెత్తిమీద అక్షింతలు వేసి పంపించాడు. ఈసారి మళ్ళీ అతడి దగ్గరికి ఏ మొహం పెట్టుకుని వెళ్లాలి?

నాలో నేను సతమతమయ్యాను. విస్సు నన్ను చాలా అభిమానిస్తాడు. దేంట్లోనూ రాజీపడని మనస్తత్వం అతడిది. ఆ భావాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. ఇంకా మెరుగులు దిద్దుకున్నాయి. కట్నం తీసుకోవడం దురాచారం అని నమ్మే విస్సుని ఎలా మార్చగలను? నాది అజ్ఞానం కాదా? నా మనసులో విపరీతమైన అలజడి రేగింది. చిన్ననాటి చెలిమి పదేపదే గుర్తొచ్చింది.

దాదాపు రెండువారాలు గడిచాయి. ఓ రోజున కాకినాడలో వుంటున్న పార్థసారథి ఇంటికి బయలుదేరాను. నేను వెళ్ళేసరికి విస్సు నన్ను చూసి సాదరంగా ఆహ్వానించాడు. పార్థసారథి నేను వచ్చేటప్పటికి జారుకున్నాడు. వాడి భార్య స్ట్రాంగ్‌గా కాఫీ చేసి ఇచ్చింది. కాసేపు పిచ్చాపాటి మాట్లాడుకున్నాం.

విస్సును వెంటబెట్టుకుని సర్పవరం జంక్షన్‌కి వచ్చాను. అక్కడ్నించి శ్రీ భావనారాయణస్వామి ఆలయానికి వెళ్లాం. పిఠాపురం మహారాజుల కాలంలో ఈ దేవాలయం మహా వైభవంగా విలసిల్లింది. విష్ణువర్ధనుని, కలోత్తుంగదేవుని శాసనాలు ఇక్కడ కనిపిస్తాయి. కాటయవేముని విగ్రహం ఆలయంలో వుంది. నేను కాకినాడ వస్తే సర్పవరంలోని ఈ ప్రాచీన వైష్ణవ క్షేత్రాన్ని చూడకుండా వెళ్ళలేను. స్వామి దర్శనం అయిన తరువాత కాసేపు అక్కడే కూర్చున్నాం. విషయాన్ని మెల్లగా కదిపేను. సూటిగా చెప్పలేదు.


విస్సు నవ్వి ''ఈ డొంకతిరుగుడెందుకు అంకుల్! చెప్పేదేదో సూటిగా చెప్పొచ్చుగా'' అన్నాడు చిద్విలాసంగా.

నేనూ ఓ వంకర నవ్వు నవ్వి చెప్పాను.

''నువ్వు లవ్ మ్యారేజీ చేసుకోవాలని నిర్ణయించుకోవడం మాకందరికీ సంతోషమే. వాళ్ళు కట్నం ఇస్తానన్నప్పుడు తీసుకోవడంలో తప్పేంటట? ప్రతి విషయంలోనూ మీ నాన్నని బాధపెట్టడం అంత మంచిదికాదు. కట్నం కావాలని అడ

గడం దురాచారం. డిమాండు చేయడం అజ్ఞానం. వాళ్ళంతట వాళ్ళే ఇచ్చే కట్నం తీసుకుంటే ఏ ఆదర్శాలకు ఏ భంగమూ రాదు. మరీ అంత మొండితనం పనికిరాదు'' ఓ పాశుపతాస్త్రాన్ని సూటిగా గురి చూసి వదిలాను.

''నేను ఒకరి మెప్పు పొందాలని కోరుకోవడంలేదు. అలాని ఎవర్నీ క్షోభపెట్టాలని ప్రయత్నమూ చేయడంలేదు. నా నిర్ణయాలు నాకున్నాయి. రాజీపడే ఆలోచనే లేదు. ప్లీజ్ ట్రై టు అండర్‌స్టాండ్ మి!''




విస్సు మాటలు నా చెంపను ఛెళ్ళుమనిపించాయి. ధైర్యం తెచ్చుకుని లాజిక్ ప్రయోగించాను. మళ్ళీ నారాయణాస్త్రం సంధించాను. మా డిస్కషన్ తారాస్థాయికి చేరింది. ఏదేమైనా విస్సుని ఒప్పించి తీరాలని తీర్మానించుకున్నాను. అదే నా లక్ష్యంగా నిర్ణయించుకున్నాను.

''నువ్వు కట్నం తీసుకోకపోతే అంతా నిన్ను అపార్థం చేసుకుంటారు. నీవి ఆదర్శ భావాలని నాకు తెలుసు. అందరికీ తెలీదుగా! నీలో ఏదో లోపం ఉందనుకుంటారు. నేనెందుకు చెప్తున్నానో కాస్త ఆలోచించు.''

ఈసారి నేను మోతాదు పెంచి మాట్లాడాను. విస్సు నా వంక హుందాగా, ధీమాగా చూసి అన్నాడు.

''అంకుల్! మీ రీజనింగ్‌లో రవ్వంత బలం కూడా లేదు. మా నాన్నగారి సాంగత్య ప్రభావం వల్లనే మీరూ ఇలా మాట్లాడుతున్నారు. నా భావాలు నాకున్నాయి. వరకట్న నిషేధం గురించి మనం కాలేజీలో ఉపన్యాసాలిచ్చాం. సమాజం కోసం చేతనైనంతలో సేవ చేయడం కూడా మన బాధ్యతే. మనం నమ్మినవాటిని ఆచరిస్తేనే జీవితానికి అర్థం వుంటుంది. అడిగినా, అడక్కపోయినా కట్నం తీసుకోవడం నా దృష్టిలో నేరమే. మన గురించి ఎవరో అపార్థాలు చేసుకుంటారని భయపడి రాజీపడిపోతే అంతకన్నా ఆత్మద్రోహం మరోటి ఉండదంటాను.''

నేను షాక్ కొట్టినట్టు దిమ్మెరపోయాను. పరిపరి విధాలా నచ్చచెప్పాను. చివరిగా అన్నాను-

''తల్లిదండ్రుల్ని కాదని స్వతంత్రంగా సొంత నిర్ణయాలు తీసుకుంటున్న నీలాంటి యువకులు ఆశయాలూ, ఆదర్శాలూ అంటూ గొప్పలకుపోయి ఆనక పశ్చాత్తాపం చెందుతున్నారు. కుటుంబ బాధ్యతలు పట్టకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడుతుంది తప్ప వాటివల్ల ఏ ప్రయోజనమూ కనిపించడంలేదు.''

అలా అన్నానేగానీ నాలో నేనే కుమిలిపోయాను. విస్సు మాటలు నన్ను నేను అసహ్యించుకునేలా చేసాయి.

''నేను మీ గురించే బాధపడుతున్నాను అంకుల్. ఎవరైనా తప్పు చేస్తుంటే వారిని మందలించి సరైన మార్గంలో పెట్టడం వివేకం అనిపించుకుంటుంది. దేనికోసమో తెలీదుగానీ చాలామంది దురాచారాల్ని ప్రోత్సహిస్తున్నారు. సలహాలు ఇస్తూ అదేదో ఘనకార్యంలా ఫీలవుతున్నారు. నా నిర్ణయాలు, ఆశయాలు సరైనవేనని నాకూ, మీకూ తెల్సు. అయినా అవగాహన లేకుండా నన్ను నా భావాల నుంచి డైవర్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు మీరు. ఇది చాలా దురదృష్టకరం. మనలో పేరుకుపోతున్న అంధకారం వల్లనే మన మనసులు దేనికీ స్పందించలేకపోతున్నాయి. ఇప్పటికైనా మనం వెలుతురులోకి ప్రయాణిస్తే సమాజం కలుషిత వాతావరణం నుంచి బయటపడుతుంది. ఈ సత్యాన్ని గ్రహించలేకపోతున్నాం. అదే ప్రగతికి ప్రతిబంధకం అయ్యింది.''

ఆ సమయంలో విస్సు నాకు గీతోపదేశం చేస్తున్న శ్రీకృష్ణ పరమాత్మునిలా కనబడ్డాడు. ఏదో అభద్రతా భావం ఇంతకాలం నన్ను కట్టిపడేసింది.

నా సంకుచిత మనస్తత్వం మీద నాకే జాలేసింది. విస్సులో సంస్కారభావాలు అనేకం ఉన్నాయి. అవి నా తప్పిదాన్ని గుర్తుచేసాయి. అటువంటివారిని ఆదర్శంగా తీసుకుంటే మనం ఒంటరిగానే మిగిలిపోకుండా మరికొందరికి మార్గదర్శకులం కాగలమనిపించింది. దూరం నుంచి దూసుకువస్తున్న గాలి ఒక్కసారిగా ఝుయ్యిమని వీచింది.

నా మనసులోంచి ఏదో అశాంతి అదృశ్యమవుతున్న భావన!

**కడియం త్రినాథస్వామి**